nipuna
Every Wednesday Free Supplement
05.
05 జూన్ 2024
పేజీలు 8

## అథ్లెట్లకు నగదు నజరానా

పారిస్ ఒలింపిక్స్‌లో గెలిచే క్రీడాకారులకు నగదు బహుమానం ఇవ్వనున్నట్లు వరల్డ్ అథ్లెటిక్స్ (డబ్ల్యూఏ)ఏప్రిల్ 10న ప్రకటించింది. 128 ఏండ్ల ఒలింపిక్స్ చరిత్రలో క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం ఇవ్వడం ఇదే తొలిసారి. 2024 ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు గెలిచే క్రీడాకారులకు 50 వేల యూఎస్ డాలర్లు (రూ.41.60 లక్షలు) అందించనున్నది. ఇందుకు 2.4 మిలియన్ల డాలర్లను ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) వద్ద డిపాజిట్ చేసింది. దీంతో నగదు బహుమానాన్ని ప్రకటించిన తొలి అంతర్జాతీయ క్రీడా సమాఖ్యగా డబ్ల్యూఏ నిలిచింది.

# రాష్ట్రపతి రాజ్యాధినేత.. ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత

**1. భారత రాజ్యాంగ లక్షణాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
1. భారత రాజ్యాంగం ప్రపంచంలోని రాజ్యాంగాల్లోకెల్లా అతిపెద్దది
2. భారత రాజ్యాంగం గతిశీలక రాజ్యంగా పరిగణించబడుతుంది
3. భారత రాజ్యాంగం ఒక అరువు మూట
A) పైవన్నీ B) 2
C) 1 D) రెండు తప్పు సమాధానాలు
**జవాబు: A**

**2. భారత రాజ్యాంగంలోని అంశాలకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
A) 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలు
B) 395 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 21 భాగాలు
C) 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 25 భాగాలు
D) 395 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు
**జవాబు: D**

**3. భారత పార్లమెంటరీ తరహా ప్రభుత్వానికి సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
1. పార్లమెంటరీ ప్రభుత్వం అంటే శాసనసభకు కార్యనిర్వాహక శాఖకు బాధ్యత వహించి ఉండే ప్రభుత్వం
2. దీనిలో ప్రధానమంత్రి, మంత్రి మండలి, లోక్‌సభకు బాధ్యత వహిస్తారు
3. భారతదేశం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని అమెరికా నుంచి గ్రహించింది
A) పైవన్నీ B) 1, 2 C) 2, 3 D)1, 3
**జవాబు: B**

**4. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
A) రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం సభ్యుల సంఖ్య- 389
B) భారత స్వాతంత్ర్య చట్టం 1947 ద్వారా రాజ్యాంగ పరిషత్‌కు చట్టబద్ధత కల్పించారు
C) దేశ విభజన జరగడం వల్ల రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం సభ్యుల సంఖ్య 229కి తగ్గింది
D) రాజ్యాంగ పరిషత్‌కి ఎన్నికైన ప్రముఖ యూరోపియన్- ఫ్రాంక్ ఆంథోని
**జవాబు: C**

**5. రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన తెలుగువారిని గుర్తించండి?**
1. టంగుటూరి ప్రకాశం 2. నీలం సంజీవరెడ్డి
3. పట్టాభి సీతారామయ్య 4. కళా వెంకట్రావు
5. ఎన్జీరంగా
A) పైవన్నీ B) 1, 3, 4, 5
C) 1, 2, 3, 5 D) 1, 2, 3
**జవాబు: A**

**6. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
1. రాజ్యాంగంలో ఒకటో భాగంలోని ఆర్టికల్ 1-4 వరకు భారత యూనియన్, భూభాగం గురించి వివరిస్తాయి
2. భారత రాజ్యాంగంలో సమాఖ్య అనే పదం స్థానంలో యూనియన్ అనే పదాన్ని ఉపయోగించారు
3. భారత యూనియన్ అనే భావన కంటే భారత భూభాగం అనే భావన విస్తృతమైనది
A) పైవన్నీ B) 1, 2 C) 2, 3 D) 1, 3
**జవాబు: A**

**7. కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
1. ఆర్టికల్ 2 ప్రకారం భారతదేశంలో ఇతర దేశాల భూభాగాలను కలుపుకొన్నప్పుడు ఎటువంటి రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరం లేదు
2. భారత భూభాగంలోని మార్పులు చేర్పులకు సంబంధించి సాధారణ మెజారిటీ సరిపోతుంది
A) 2 B) 1
C) రెండు సరైన సమాధానాలు
D) రెండు తప్పు సమాధానం
**జవాబు: B**

**8. ఆర్టికల్ 5కు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
1. రాజ్యాంగం అమల్లోకి వచ్చే సమయానికి భారతదేశంలో నివసించే పౌరులు భారతీయులే అని చెబుతుంది
2. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చే ముందు నాటికి కనీసం ఐదు సంవత్సరాలు భారతదేశంలో నివసించి ఉండేవారు కూడా భారతీయులే అని చెబుతుంది



A) పైవన్నీ B) 1 C) 2
D) రెండు తప్పు సమాధానాలు **జవాబు: A**

**9. కింది ఏ ఆర్టికల్ పాకిస్థాన్‌కు వలస వెళ్లి తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చే పౌరుల గురించి తెలుపుతంది?**
A) ఆర్టికల్ 6 B) ఆర్టికల్ 7
C) ఆర్టికల్ 8 D) ఆర్టికల్ 9
**జవాబు: B**

**10. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. రాజ్యాంగ పరిషత్‌లో అత్యంత వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా చర్చించిన అంశం ప్రాథమిక హక్కులు
2. ప్రాథమిక హక్కులు మూడో భాగంలో ఆర్టికల్ 12 నుంచి 35 వరకు కలవు
3. ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగం బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించింది
A) పైవన్నీ B) 1, 2 C) 2, 3 D) 1, 3
**జవాబు: B**

**11. మొట్టమొదటిసారి స్వరాజ్ బిల్లులో భారతీయులకు వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కులు కావాలనే డిమాండ్ చేసింది ఎవరు?**
A) గాంధీజీ B) తిలక్ C) అనీ బీసెంట్
D) ఎంఎ అన్సారి **జవాబు: B**

**12. కిందివాటిలో సరైనవి గుర్తించండి.**
1. 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ 19 రకాల ప్రాథమిక హక్కులు భారతీయులకు అవసరమని పేర్కొంది
2. సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన 1931లో జరిగిన కాంగ్రెస్ సమావేశం ప్రాథమిక హక్కుల తీర్మానాన్ని ఆమోదించింది
A) పైవన్నీ B) 1 C) 2
D) రెండు తప్పు సమాధానాలు **జవాబు: ALL**

**13. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు చేర్చడం కోసం రాజ్యాంగ పరిషత్ ఎవరి అధ్యక్షతన సలహా సంఘాన్ని నియమించింది?**
A) జేబీ కృపలాని B) బీఆర్ అంబేద్కర్
C) తేజ్ బహదూర్ సప్రూ D) వల్లభాయ్ పటేల్
**జవాబు: D**

**14. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
A) 1215 మాగ్నాకార్టా ప్రకటనను హక్కులకు మూలంగా భావిస్తారు
B) అమెరికా రాజ్యాంగ పితామహుడు జేమ్స్ మాడిసన్ బిల్స్ ఆఫ్ రైట్స్ రూపొందించాడు
C) రాజ్యాంగంలో సామాజిక, ఆర్థిక, రాజకీయాన్ని రష్యా విప్లవం నుంచి పొందుపరిచారు
D) 1945 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసింది **జవాబు: D**

**15. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. ఆర్టికల్ 16(1)- ప్రభుత్వ ఉద్యోగాల్లో పౌరులందరికీ సమాన అవకాశాలు
2. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎనిమిది రకాల వివక్షలు రద్దు చేయాలని తెలిపే ఆర్టికల్-16(2)
A) పైవన్నీ B) 1 C) 2
D) రెండు తప్పు సమాధానాలు **జవాబు: B**

**16. ఏదైనా ఒక రాష్ట్రం లేదా స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి ఉద్యోగాల విషయంలో స్థానిక నివాస రిజర్వేషన్లను కింది ఎవరు నిర్దేశించవచ్చు?**
A) ప్రధానమంత్రి B) సుప్రీం కోర్టు
C) పార్లమెంటు D) ఉపరాష్ట్రపతి
**జవాబు: C**

**17. ఆదేశిక సూత్రాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
1. ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగంలో నాలుగో భాగంలో ఆర్టికల్ 36-51 వరకు కలవు
2. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలను స్పెయిన్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు
3. 1935 భారత ప్రభుత్వ చట్టంలో వీటిని ఇన్‌స్ట్రుమెంట్స్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ అనే పేరుతో పొందుపరిచారు
A) 1, 3 B) 2, 3 C) 1, 2 D) పైవన్నీ
**జవాబు: A**

**18. ఆదేశిక సూత్రాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది గుర్తించండి?**
A) ఆదేశిక సూత్రాల ప్రధాన ఉద్దేశం సంక్షేమ రాజ్యాన్ని స్థాపించడం
B) ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరచడానికి తోడ్పడిన రిపోర్టులు నెహ్రూ రిపోర్టు, సప్రూ కమిటీ రిపోర్టు
C) ఆదేశిక సూత్రాలు రాజ్యం నిర్వచించవలసిన విధులను సూచిస్తుంది
D) ఆదేశిక సూత్రాలను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలి **జవాబు: D**

**19. కింది వాటిలో పార్లమెంటరీ ప్రభుత్వ ముఖ్య లక్షణం కానిది ఏది?**
A) పార్లమెంటరీ వ్యవస్థలో శాసన శాఖకు, కార్యనిర్వాహక శాఖకు మధ్య ఎలాంటి సంబంధం ఉండదు
B) పార్లమెంటరీ వ్యవస్థలో రెండు రకాలైన అధిపతులు ఉంటారు
C) పార్లమెంటరీ వ్యవస్థలో మంత్రి మండలికి సంయుక్త, వ్యక్తిగత బాధ్యతలు ఉంటాయి
D) పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధానమంత్రి, క్యాబినెట్‌కు ప్రాముఖ్యత ఉంటుంది **జవాబు: A**

**20. కింది వాటిలో అధ్యక్ష తరహా ప్రభుత్వం లేని దేశం ఏది?**
A) అమెరికా B) ఫ్రాన్స్ C) ఆస్ట్రేలియా
D) అర్జెంటీనా **జవాబు: C**

**21. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. రాజ్యాంగంలో 5వ భాగంలో ఆర్టికల్ 52 నుంచి 151 వరకు కేంద్ర ప్రభుత్వం గురించి వివరించారు
2. రాజ్యాంగంలో 5వ భాగంలో ఆర్టికల్ 52 నుండి 157 వరకు కేంద్ర ప్రభుత్వం గురించి వివరించారు
3. 5వ భాగంలో శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయ శాఖ గురించి ఉంటుంది
A) 1, 3 B) 2, 3 C) 2
D) 1 **జవాబు: A**

**22. రాష్ట్రపతి కింది వాటిలో ఏ సభ్యులను నియమిస్తాడు?**
1. ఎన్నికల సంఘం 2. కాగ్
3. యూపీఎస్సీ 4. ఆర్థిక సంఘం
5. జాతీయ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కమిషన్లు
A) పైవన్నీ B) 1, 2, 3, 4
C) 2, 3, 4, 5 D) 1, 3, 5
**జవాబు: A**

**23. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
A) ఆర్టికల్ 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలిని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తాడు
B) రాష్ట్రపతి ఏ ప్రాంతాన్నయినా షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటించవచ్చు
C) ఆర్టికల్ 240 ప్రకారం ఢిల్లీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రిని నియమిస్తాడు
1) A, B 2) పైవన్నీ 3) B, C 4) A, C
**జవాబు: 1**

**24. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. భారత రాజ్యాంగంలో 5వ భాగంలో ఆర్టికల్ 74, 75, 78లో ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రిమండలి వివరాలు కలవు
2. రాష్ట్రపతి రాజ్యాధినేతగా, ప్రధానమంత్రి ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తారు
3. భారత రాజ్యాంగంలో ఏదైనా పదవిని అమెరికా అధ్యక్షుడితో పోల్చవలసి వస్తే దాన్ని ప్రధానమంత్రితో పోల్చాలి. కానీ రాష్ట్రపతితో పోల్చకూడదని నెహ్రూ వ్యాఖ్యానించాడు
A) పైవన్నీ B) 1, 2 C) 2, 3 D) 1, 3
**జవాబు: B**

**25. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. పార్లమెంట్ అనే పదం parley అనే ఫ్రెంచి పదం నుంచి గ్రహించారు. దీని అర్థం సమావేశం
2. భారతదేశం పార్లమెంటరీ వ్యవస్థను బ్రిటన్ నుంచి గ్రహించింది
3. రాజ్యాంగంలో 5వ భాగంలో ఆర్టికల్ 79-152 వరకు పార్లమెంట్ నిర్మాణం మొదలైన అంశాల గురించి తెలుపుతుంది
A) పైవన్నీ B) 1, 2 C) 2, 3 D) 1, 3
**జవాబు: B**

**26. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. రాజ్యాంగంలో 6వ భాగంలో ఆర్టికల్ 152-237 వరకు రాష్ట్ర ప్రభుత్వం గురించి పేర్కొన్నారు
2. 6వ భాగంలో ఆర్టికల్ 153-167 వరకు కార్యనిర్వాహక వ్యవస్థ గురించి పేర్కొన్నారు
3. గవర్నర్‌ను నియమించే పద్ధతిని బ్రిటన్ నుంచి స్వీకరించారు
A) ALL B) 1, 2 C) 1, 3 D) 2, 3
**జవాబు: B**

**27. కింది వాటిలో సరికానిది గుర్తించండి**
A) ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారి గవర్నర్
B) గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు
C) గవర్నర్ ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అని 1979లో సుప్రీంకోర్టు ఒక తీర్పులో తెలిపింది
D) గవర్నర్‌తో ప్రమాణ స్వీకారం చేయించేది రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి **జవాబు: C**

**28. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
1. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన ఉంటే దాన్ని సమాఖ్య వ్యవస్థ అంటారు
2. అధికారాలన్నీ ఒకే ప్రభుత్వంలో కేంద్రీకృతమై ఉంటే దాన్ని ఏకకేంద్ర ప్రభుత్వంగా పిలుస్తారు
3. ఏక కేంద్ర వ్యవస్థ గల దేశాలు బ్రిటన్, చైనా
4. సమాఖ్య వ్యవస్థ గల దేశాలు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా
A) పైవన్నీ B) 1, 2, 3
C) 1, 2, 4 D) 2, 3, 4 **జవాబు: A**

**29. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
A) రాజ్యాంగంలో 11వ భాగంలో ఆర్టికల్ 245-255 వరకు కేంద్ర, రాష్ట్ర శాసన సంబంధాలు పేర్కొన్నారు
B) దేశం మొత్తానికి గాని లేదా ఏదైనా ప్రాంతానికి మాత్రమే వర్తించేటట్లు పార్లమెంట్ చట్టాలు రూపొందించవచ్చు
C) మేఘాలయ, మిజోరం, త్రిపురలోని స్వయం ప్రతిపత్తి జిల్లాల్లోని గిరిజన ప్రాంతాలకు రాష్ట్రపతి నియమాలను రూపొందిస్తాడు
D) రాష్ట్ర శాసనసభలకు సీమాంతేతర చట్టాల పరిధి ఉంటుంది
**జవాబు: D**

**30. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. కేంద్ర జాబితాలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ప్రారంభంలో 99 అంశాలు ఉన్నాయి
2. కేంద్ర జాబితాలోని అంశాలపై పార్లమెంట్ చట్టాలను రూపొందిస్తుంది, సవరిస్తుంది, రద్దు చేస్తుంది
A) 1 B) 2 C) 1, 2
D) రెండు తప్పు సమాధానాలు **జవాబు: B**

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

